## ఎంపీ వద్దిరాజు ఇంట

# మంత్రి గంగుల బర్త్‌డే





**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

మంత్రి గంగుల కమలాకర్ పుట్టినరోజు వేడుకలు రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర నివాసంలో సోమవారం రాత్రి ఘనంగా జరిగాయి. బంజారాహిల్స్ ఎమ్మెల్యే కాలనీలోని రవిచంద్ర ఇంట్లో మున్నూరుకాపు ప్రముఖుల హర్షధ్వానాల మధ్య మంత్రి కమలాకర్ కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా మంత్రికి శుభాకాంక్షలు వెల్లువెత్తాయి. మంత్రికి ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య, జల వనరుల అభివృద్ధి సంస్థ ఛైర్మన్ వి. ప్రకాష్, జీహెచ్ఎంసీ మాజీ మేయర్ బొంతు రాంమోహన్, మున్నూరుకాపు సంఘం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కొండా దేవయ్య, మున్నూరుకాపు సంఘం (కాచిగూడ) రాష్ట్ర అధ్యక్షులు మణికొండ వెంకటేశ్వరరావు, పబ్లిక్ సర్వీస్ కమిషన్ మాజీ సభ్యుడు సి. విఠల్, ఐఎఎస్ అధికారి వాసం వెంకటేశర్లు, కస్టమ్స్, జీఎస్టీ మాజీ చీఫ్ కమిషనర్ రంగిశెట్టి మంగబాబు, ప్రముఖ విద్యావేత్త మల్కా కొమురయ్య, అడిషనల్ కలెక్టర్ గార్లపాటి వెంకటేశ్వర్లు, రిటైర్డ్ జాయింట్ కలెక్టర్ నాగేందర్ బాబు, నిజాం క్లబ్ మాజీ అధ్యక్షులు ఏనుగుల రాజేందర్, మున్నూరుకాపు ప్రముఖులు సర్దార్ పుటం పురుషోత్తం, తూము రాజుకుమార్ పటేల్, విష్ణువర్ధన్, గాలి అనిల్ కుమార్, ఆకుల రజిత్, ఈసంపల్లి వెంకన్న, మరికల్ పోత సుధీర్ కుమార్, కూసం శ్రీనివాస్, వద్దిరాజు శ్రీనివాస్, కొండా లక్ష్మణ్, కాసారం రమేష్, బోరిగం విజయ్, ఆర్. వి. మహేందర్, జెన్నాయికోడే జగన్మోహన్, వాసాల వెంకటేశ్వర్లు, కోట్ల వినోద్ కుమార్, ప్రముఖ వ్యాపారవేత్త డాక్టర్ శేట్లం రంగయ్య, ప్రముఖ న్యాయవాదులు ఊసా రఘు, కొండూరు వినోద్ కుమార్, గుండ్లపల్లి శేషగిరిరావు, లవంగాల అనిల్ కుమార్, పోలీసు అధికారులు సుబ్బన్న, శ్రీధర్ తదితరులు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. అలాగే, గాయత్రి గ్రానైట్స్ మేనేజర్ జి. శ్రీనివాస్ రెడ్డి, ఎంపీ వద్దిరాజు కార్యాలయ సిబ్బంది మంత్రి గంగులకు శుభాకాంక్షలు చెప్పారు.



## బాలయ్య బాబును కలిసిన

# నల్లమల రంజిత్



**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

సికింద్రాబాద్ లో జరిగిన ఎన్టీఆర్ శతజయంతి వేడుకలలో ఖమ్మం నందమూరి బాలయ్య బాబు అభిమానులు పాల్గొనడం జరిగింది ఈ కార్యక్రమంకి అతిథిగా విచ్చేసిన బాలయ్య బాబు ఖమ్మం నుంచి వచ్చిన నల్లమల రంజిత్ ని పిలిచి ఖమ్మం లో పార్టీ గురించి చర్చించడం జరిగింది. ఈ నెల మే 12 ,13,14 న ఖమ్మం సర్దార్ పటేల్ స్టేడియంలో జరిగే రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు నందమూరి కుటుంబం నుండి ఒకరు హాజరు కావాలని నల్లమల రంజిత్ బాలయ్య బాబు ని కోరడం జరిగింది. ఇందులో భాగంగా కబడ్డీ ఛాంపియన్స్ ట్రోఫీలను ఆవిష్కరించిన బాలయ్య బాబు ఈ పోటీ కార్యక్రమంని పార్టీలకు అతీతంగా విజయవంతం చేయాలి అని అభిమానులకి సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గోపి శంకర్, మధు తారక్, సతీష్, ఆజాద్, రంగారావు, రాము, సింహాద్రి తదితరులు పాల్గొన్నారు.